మంత్రికి సన్మానం



దుండిగల్: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు శనివారం సన్మానించారు. టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి కలిసి సన్మానించారు. నియోజక వర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్, రాష్ట్ర ఓబీసీ సెల్ జాయింట్ కన్వీనర్ గడ్డమీది భరత్ గౌడ్ పాల్గొన్నారు.

మార్పు వస్తే సస్పెక్ట్‌షీట్ ఎత్తివేస్తాం



కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న డీఐ కనకయ్య

జీడిమెట్ల: సస్పెక్ట్ షీట్ ఉన్న వ్యక్తులు మంచి ప్రవర్తనతో మెదిలితే వారిపై ఉన్న సస్పెక్ట్‌షీట్‌ను తీసివేస్తామని జీడిమెట్ల డీఐ కనకయ్య అన్నారు. జీడిమెట్ల పీఎస్ పరిధిలో సస్పెక్ట్‌షీట కలిగి ఉన్న వ్యక్తులను శనివారం స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. షీటు ఉన్నవారు క్రిమినల్ యాక్టివిటీస్‌లో పాల్గొంటే వారిపై గ్యాంగ్‌ఫైల్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎస్ఐ శ్యాంబాబు, క్రైంటీం ఉన్నారు.

కేవీఆర్ కన్వెన్షన్‌లో శ్రీసఖి ఫ్యాషన్ ఎక్స్‌పో



కుత్బుల్లాపూర్: కొంపల్లి మున్సిపల్ పరిధిలోని కేవీఆర్ కన్వెన్షన్ హాల్‌లో శ్రీసఖి పేరుతో ఫ్యాషన్, జ్యువెలరీ, లైఫ్‌స్టైల్ ఎక్స్‌పోను శనివారం ప్రారంభించారు. దీపికగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీసఖిని ఆర్యవైశ్యం సంఘం మహిళా ప్రెసిడెంట్ సుజాత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగిన ఈ ఎగ్జిబిషన్ కమ్ సేల్ ఎక్స్‌పోలో మహిళల అభిరుచులకు అనుగుణంగా వస్త్రాలు, ఫ్యాషన్ జ్యువెలరీ, అలంకరణ ఐటమ్స్‌తో కూడిన 26 స్టాళ్లను అందుబాటులో ఉంచారు.

వైద్యం అందక గర్భిణి మృతి

జవహర్‌నగర్: జవహర్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో సరైన వైద్యం అందక ఓ గర్భిణీ మృతి చెందిన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కార్మానాకు చెందిన శామలపల్లి నిఖిత (22) గర్భిణీ. కాగా ఆమెకు తీవ్ర రక్తస్రావం రావడంతో ఈనెల 15న జవహర్‌నగర్‌లోని లో ఆస్పత్రికి రావడంతో వైద్యులు రక్తం ఎక్కించి చికిత్స అందించి ఇంటికి పంపించారు. ఆమె ఆరోగ్యం క్షీణించి తీవ్ర రక్తస్రావం అవడంతో శనివారం ఉదయం అదే ఆసుపత్రికి తిరిగి తీసుకొచ్చారు. ఈ మేరకు వైద్యులు ఆమెకు చికిత్స అందిస్తుండగా.. అపస్మారక స్థితిలోకి వెళ్లింది. సీపీఆర్ చేసినా.. ఎలాంటి స్పందన లేకపోవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన నిఖిత మధ్యాహ్నం మృతి చెందిందని వైద్యులు ధ్రువీకరించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా వారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపు కలెక్టరేట్‌లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

సాక్షి,మేడ్చల్ జిల్లా: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ అధ్వర్యంలో తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని అంతాయిపల్లి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మీటింగ్ హాల్‌లో ఈనెల18న ఉదయం 10 గంటలకు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి టి.ఝాన్సీరాణి ప్రకటించారు. ప్రజా ప్రతినిధులు, గౌడ కుల సంఘాల నాయకులు, వివిధ కులాల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

డీవీజీ ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం

ఆల్విన్‌కాలనీ: ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీలో నివసించే రమణయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి డీవీజీ ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అశోక్, రాము, పాండు, ఈశ్వర్, రాంబాబు, రమాచారి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

గుంతలమయం.. ప్రమాదాలకు నిలయం!

గుంతల రోడ్లతో వాహనదారులకు తిప్పలు
రాకపోకలకు అంతరాయం
ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

నిజాంపేట్: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. ఓ వైపు వర్షాకాలంలో కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లు అన్నీ గుంతలమయమవుతున్నా అధికారుల్లో మాత్రం నిద్రమత్తు వీడటం లేదు. ఓ వైపు వర్షకాలంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను ఎక్కడ కూడా వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తున్న ఇక్కడ మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ముఖ్యంగా బాచుపల్లి ప్రధాన రోడ్డు పూర్తిగా గుంతలమయమై వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కల్గిస్తుంది. బాచుపల్లి ప్రధాన రోడ్డు ఓవైపు ప్లైఓవరు పనులు కొనసాగుతుండగా, మరోవైపు గుంతలమయమైన రోడ్డుతో వాహనదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. బాచుపల్లి చౌరస్తా దాటాలంటే సుమారు అరగంట సమయం పడుతుందంటే పరిస్థితిని అంచనా వేయవచ్చు. ప్రగతినగర్‌లో తీవ్ర వర్షం పడిదంటే చాలు రోడ్లపై ఎక్కడికక్కడే వరద నీరు చేరి తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.

గతుకుల రోడ్లతో ట్రాఫిక్ జామ్

రోడ్లపై ఏర్పడిన గుంతలను ఎప్పటికప్పుడు అధికారులు మరమ్మతులు చేయకపోవడంతో రోడ్లపై గుంతలు పెద్దగా ఏర్పడుతున్నాయి. దీంతో వాహనాల వేగాన్ని తగ్గించడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం బాచుపల్లి, నిజాంపేట్, ప్రగతినగర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది.

నత్తనడకనా ఫ్లైఓవర్ పనులు

బాచుపల్లి ఫ్లైఓవర్ పనులు రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైనప్పటికీ ఇప్పటివరకు పూర్తి కాలేదు. మియాపూర్ నుంచి గండిమైసమ్మ చౌరస్తా వైపు వెళ్లే రోడ్డులో బాచుపల్లి సర్కిల్ వద్ద ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు గత ప్రభుత్వం సుమారు రూ.100 కోట్ల నిధులతో పనులు ప్రారంభించింది. సుమారు 1.5 కిలో మీటరు దూరం నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులను వేగంగా పూర్తి చేస్తే సమస్య చాలా వరకు పరిష్కారం అవుతుంది.



బాచుపల్లి మల్లంపేట్ రోడ్డులో పల్టీ కొట్టిన వాహనం

తరచూ ప్రమాదాలు

గుంతలమయమైన రోడ్లతో తరచుగా వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ముఖ్యంగా బాచుపల్లి ప్రధాన రోడ్డులో గత నెలలో కురిసిన వార్షాలకు రోడ్లు గుంతలమయం అవ్వడంతో రాత్రి సమయంలో రెండు వాహనాలు ప్రమాదాలకు గురయ్యాయి. వాహనంలో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదాలు జరగలేదు. కానీ వాహనాలు మాత్రం తీవ్రంగా దెబ్బతిన్నాయి. బుధవారం బాచుపల్లి నుంచి మల్లంపేట్ రోడ్డులో సైతం మరో వాహనం పల్టీ కొట్టింది.

ట్రాఫిక్ పోలీసులకు సవాలే..

ప్రతి రోజు ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ట్రాఫిక్ పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయిన పూర్తి స్థాయిలో పరిష్కారం కావడం లేదు. ముఖ్యంగా రోడ్లపై ఏర్పడిన గుంతలను సైతం మియాపూర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ ప్రశాంత్ ఆధ్వర్యంలో ప్రధాన రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు తమ సిబ్బందితో కలిసి కృషి చేస్తున్నారు. ఇతర విభాగాల అధికారులు సైతం ఈ సమస్య దృష్టి పెడితే బాగుంటుందని స్థానికులు వాపోతున్నారు.



ప్రమాదానికి గురైన కారును క్రేన్ సాయంతో తొలగిస్తున్న దృశ్యం



గుంతల రోడ్లపై ప్రమాదానికి గురైన వాహనం

వరదనీరు సాఫీగా వెళ్లేలా..

భారీ వర్షంతో జలమయం..
స్పందించిన అధికారులు

కుత్బుల్లాపూర్: సకాలంలో కుత్బుల్లాపూర్ సర్కిల్, హైడ్రా, జలమండలి, మాన్సూన్ అధికారులు, సిబ్బంది స్పందించి ముంపు నుంచి కాపాడటంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని జీడిమెట్ల డివిజన్ వైష్ణవి కాలనీలో అర్ధరాత్రి మూడు గంటల సమయంలో ప్రధాన రోడ్డు మొత్తం వర్షపు నీటితో నిండిపోయింది. నాలుగు కార్లు నీటిలోనే నిలిచిపోయాయి. దీంతో అర్ధరాత్రి నుంచి కాలనీ వాసులు బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. ఇదే విషయాన్ని శనివారం ఉదయం ఉప కమిషనర్ నరసింహకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి కాలనీకి చేరుకున్నారు. వర్షపు నీరు ఉన్న ప్రాంతాన్ని గుర్తించి ఇంజనీరింగ్ విభాగం డీఈ పాపమ్మ, ఏఈ అనురాగ్‌లను అక్కడికి రప్పించి నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదే క్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అనూష సూచన మేరకు సిబ్బంది గల్ఫర్ ద్వారా జామ్ అయినా ప్రాంతాన్ని శుభ్రం చేయడం, ఇదే క్రమంలో మాన్సూన్ ఎస్ఐ శ్రీనివాస బాబు, మార్షల్ జాఫర్ హుస్సేన్, సూపర్‌వైజర్ ఆకాష్ సైతం సిబ్బందితో అక్కడికి చేరుకొనికో ఆర్డినేషన్ చేయడంతో ఎట్టకేలకు వర్షపు నీరు తొలగించారు. సుమారు నాలుగు గంటల పాటు శ్రమించి రోడ్డుపై ఉన్న వర్షపు నీటిని తొలగించారు. సంక్షేమ సంఘం ప్రతినిధులు చంద్రశేఖర్, రాకేష్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేసిన ఆయా విభాగాల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.



వర్షపు నీరు నిలిచిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఉప కమిషనర్ నరసింహ



జామైన ప్రాంతాన్ని శుభ్రం చేయిస్తున్న డీఈ పాపమ్మ, ఏఈ అనురాగ్

నాలా పనులు సత్వరమే చేపట్టాలి

నిజాంపేట్: నాలా పనులను సత్వరమే చేపట్టాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ అన్నారు. కార్పొరేషన్‌లోని పాపయ్య కుంట నుంచి సిరి బాలాజీ టవర్స్ రోడ్డు వరకు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షం కురుస్తున్న ప్రతిసారి వర్షపు నీరు రోడ్డు మీదికే కాకుండా సమీపంలో ఉన్న అపార్ట్‌మెంట్ సెల్లార్‌లోకి నీరు చేరడం ద్వారా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దాదాపు రూ.30 కోట్ల నుంచి 50 కోట్ల ఖర్చుతో నిర్మించిన ఎస్ఎన్‌డీపీ అసంపూర్తి పనుల వల్ల ఈ సమస్య ఇంకా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దాసి నాగరాజు, సుమన్‌రావు, రవి యాదవ్, సతీష్ కృష్ణ, నరసింహారెడ్డి, సురేష్, కిషన్‌కుమార్, ఈశ్వరరావు, యాదయ్య, విష్ణు పాల్గొన్నారు.



నాలాను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

నిధులున్నా నిర్లక్ష్యం ఎందుకు?

- నాలా పనులు త్వరగా పూర్తి చేయాలి
- నాణ్యత లోపిస్తే చర్యలు
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: గత ప్రభుత్వంలో ఎస్‌హెచ్‌డీబీ నిధులు కేటాయించినా సున్నం చెరువు నుంచి మైసమ్మ చెరువు వరకు, కాముని చెరువు నుంచి ముళ్లకత్వ చెరువు వరకు నాలా వాల్ నిర్మాణం పనుల్లో నిర్లక్ష్యమెందుకని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ప్రశ్నించారు. రంగధాముని చెరువు నుంచి కూకట్‌పల్లి బస్ డిపో వద్ద వరకు నిర్మిస్తున్న నాలా పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేటర్‌లు ఇరిగేషన్, మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించకపోవటం బాధాకరమన్నారు. హైడ్రా అధికారులు కూల్చి వెళ్లి పోవటం తప్ప ఆపై వచ్చే సమస్యలకి పరిష్కారం చూపటం లేదన్నారు. గత ప్రభుత్వంలో కట్టిన రిటర్నింగ్ వాల్ వల్లే ఇప్పుడు సేఫ్ జోన్‌లో ఉన్నామని తెలిపారు. వర్షాలు వచ్చినప్పుడు హడావుడి చేసే అధికారులు కాస్త ముందు చూపుతో స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి సమస్య రాకుండా చూడాలని సూచించారు. ఇప్పటికే 103 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా పనుల్లో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. ఏదైనా ఇబ్బంది ఉంటే తనను సంప్రదించాలని, ఇప్పటికే చాలా ఆలస్యమైందన్నారు. దీనివల్ల స్వాన్‌లేక్ అపార్టుమెంట్, పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



నాలా పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హన్మంత్‌రెడ్డి



కొలన్ హన్మంతరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

దుండిగల్: కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. శనివారం దుండిగల్ మున్సిపల్ పరిధి భౌరంపేట్‌కు చెందిన సాల్మాన్‌రాజు ఆధ్వర్యంలో 200 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కుండువాలు కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. హామీలను అమలు చేస్తు సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

◆ భౌరంపేట్ 60 గజాలు, లక్ష్మీనగర్ నుంచి ఇందిరమ్మ కాలనీలోని బ్లాక్ 81 నుంచి 86 వరకు ఛిద్రమైన సీసీ రోడ్డు పనులకు హన్మంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అదే విధంగా ఇందిరమ్మ కాలనీ 84వ బాలక్ నుంచి 86వ బ్లాక్‌ల వద్ద నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు బోర్‌వెల్‌ను వేయించి ప్రారంభించారు. మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక నిధులు మంజూరు చేశారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి బాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ సల్మాన్ రాజ్, శ్రీనివాసు, షరీఫ్, నరసింహులు, సుధీర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు పురస్కారం

ఒక్కొక్కరికీ రూ.10 వేలు అందజేత

సాక్షి,మేడ్చల్ జిల్లా: మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో 2024-25 సంవత్సరంలో పదోతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున చెక్కులను జిల్లా కలెక్టర్ మనుచౌదరి అందజేశారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లాలో గతేడాది పదిలో అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. మూసాపేట్, జెడ్పీహెచ్ఎస్, (బాలికలు)కు చెందిన విద్యార్థులు జానం సోనీ (579 మార్కులు), చీకటి త్రివేణి (572 మార్కులు), సూరారం కాలనీకి చెందిన విద్యార్థి కుర్మ రాజ్ కుమార్ (563 మార్కులు), మల్కాజిగిరికి చెందిన విద్యార్థి సాయివిఘ్నేష్ (561 మార్కులు) పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున మొత్తం రూ.40 వేల విలువైన చెక్కులను డీసీపీ కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ మనుచౌదరి అందజేశారు. భవిష్యత్తులో మరింత శ్రమించి ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు.

చెత్త తరలింపులో నిర్లక్ష్యం!

కుత్బుల్లాపూర్: జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వినాయక నగర్ ప్రైమరీ స్కూల్ ముందు పారిశుద్ధ్య కార్మికులు సేకరించిన చెత్తను డంపింగ్ చేస్తున్నారు. దీంతో తీవ్రదుర్గంధం వస్తుంది. జీడిమెట్ల పారిశ్రామికవాడకు వెళ్లే కార్మికులు, స్కూల్‌కు వచ్చే విద్యార్థులలతో పాటు కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు వివిధ ప్రాంతాల నుంచి తీసుకువచ్చే చెత్తను ఇక్కడే వేసి వెళ్తున్నారని ఇదేమని ప్రశ్నిస్తే.. మళ్లీ వచ్చి తీస్తాం..! అంటూ వెళ్లిపోతున్నారే తప్ప తిరిగి రావడం లేదని వాపోతున్నారు. ఈ ప్రాంతంలో పనిచేసే సిబ్బంది పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



గుంతల రోడ్డు.. మరమ్మతులెప్పుడు?



కుత్బుల్లాపూర్: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జయభేరి నుంచి బ్యాంక్ కాలనీకి వెళ్లే రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. మున్సిపల్ అధికారులు ఇక్కడ పర్యటించి వెళ్లినప్పటికీ ఎటువంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పెద్ద గుంతలు ఏర్పడి అందులో వర్షం నీరు నిలిచింది. ఆ ప్రాంతం గుండా వెళ్లే వాహనాలు అందులో ఇరుక్కుపోవడం పరిపాటిగా మారింది. సంబంధిత అధికారులు ఈ స్పందించి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

- ఆకట్టుకున్న గోపికలు, కృష్ణుడి వేషధారణ
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం అంబరానంటాయి. ఉదయం నుంచి వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయాల వద్ద భక్తుల కోలాటాలు, భక్తి పాటలతో ఆధ్యాత్మికత నెలకొంది. కాలనీలు, బస్తీల్లో జరిగిన వేడుకల్లో చిన్నికృష్ణులు, గోపికల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. చిన్నారులు ఉట్లు కొడుతూ వారిని గోపికలు ఆటపట్టిస్తూ సందడి చేశారు. – కుత్బుల్లాపూర్



సుభాష్‌నగర్ బోధివృక్ష ఒలంపియాడ్ స్కూల్‌లో గోపికలు, చిన్ని కృష్ణులు



కోలాటం ఆడుతున్న మహిళలు



జీడిమెట్ల డివిజన్‌లో పూజలో బీజేపీ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి



మెట్‌కానిగూడలోని మల్లన్న ఆలయంలో ..



ఆలయంలో ప్రసాదం అందజేస్తున్న కమిటీ సభ్యులు



పాపయ్యయాదవ్‌నగర్‌లో జరిగిన వేడుకల్లో ..